నలువైపుల ఉన్న ధైర్యవంతులైన పిల్లలకు, సదా బాబా యొక్క సహాయం పొందే పాత్రులైన ఆత్మలకు, సదా విధానాన్ని తెలుసుకుని విధి ద్వారా సిద్ధి పొందే శ్రేష్ఠాత్మలకు, సదా బ్రహ్మాబాబా సమానంగా అంతిమం వరకు చదువు మరియు పురుషార్థం యొక్క విధిలో నడిచే శ్రేష్ఠ, మహాన్, బాబా సమాన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బేహద్ వైరాగియే సత్యమైన రాజఋషి.....27-11-87

ఋషికుమారీ,కుమారులకు బ్రహ్మాబాబా సమానంగా రాజఋషి స్థితి యొక్క గుర్తులు చెప్తూ సర్వ సహయోగి అయిన బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా రాజఋషుల సభను చూస్తున్నారు. కల్పమంతటిలో రాజులసభ అనేకసార్లు జరుగుతుంది కానీ ఈ రాజఋషుల సభ ఈ సంగమయుగంలోనే జరుగుతుంది. మీరు రాజు కూడా మరియు ఋషి కూడా. ఈ విశేషత ఈ సమయం యొక్క ఈ సభకే ఉంది. ఒక వైపు రాజ్యాధికారి అంటే సర్వ ప్రాప్తులకు అధికారి మరియు రెండవవైపు బేహద్ వైరాగ్యవృత్తి కలిగినవారు. ఒక వైపు సర్వప్రాప్తుల అధికారం యొక్క నషా మరియు రెండవవైపు బేహద్ వైరాగ్యం అలౌకిక నషా. ఎంత శ్రేష్ఠ భాగ్యమో అంత శ్రేష్ఠ త్యాగం. రెండింటి సమానత ఉండాలి. వీరినే రాజఋషి అంటారు. ఈ విధమైన రాజఋషి పిల్లల యొక్క సమానత చూస్తున్నారు. ఇప్పుడిప్పుడే అధికారిస్థితి యొక్క సంతోషం మరియు ఇప్పుడిప్పుడే బేహద్ వైరాగ్యం వృత్తి యొక్క సంతోషం, ఈ అభ్యాసంలో ఎంతవరకు స్థితులవ్వగల్గుతున్నారు అంటే రెండు స్థితుల సమానత యొక్క అభ్యాసం ఎంతవరకు చేస్తున్నారు అనేది పరిశీలిస్తున్నారు. పిల్లలందరూ నెంబర్‌వారీ అభ్యాసులే కానీ సమయం యొక్క సమీపతననుసరించి ఈ రెండింటి అభ్యాసాన్ని మరింతగా పెంచుకుంటూ వెళ్ళండి. బేహద్ వైరాగ్యం అంటే వైరాగ్యం అంటే అన్నింటి నుండి తొలగిపోవటం కాదు కానీ సర్వప్రాప్తులు ఉన్నప్పటికీ కూడా హద్దు యొక్క ఆకర్షణ మనస్సుని లేదా బుద్ధిని ఆకర్షితం చేయకూడదు. బేహద్ అంటే సంపూర్ణ సంపన్న ఆత్మలు మరియు బాబా సమానంగా సదా కర్మేంద్రియాల యొక్క రాజ్యాధికారి. సూక్ష్మశకులైన మనస్సు, బుద్ధి సంస్కారాలకు కూడా అధికారులు. సంకల్పమాత్రంగా కూడా అధీనత ఉండకూడదు. వారినే రాజఋషి అంటే బేహద్‌వైరాగ్యవృత్తి కలిగిన వారు అని అంటారు. ఈ పాత దేహం లేదా దేహం యొక్క పాత ప్రపంచం లేదా వ్యక్తభావం లేదా వైభవాలు - ఈ అన్ని ఆకర్షణలతో సదా మరియు సహజంగా దూరంగా ఉండేవారు.

ఎలా అయితే విజ్ఞానశక్తి భూమి యొక్క ఆకర్షణకు అతీతంగా తీసుకువెళ్తుందో అదేవిధంగా శాంతిశక్తి ఈ అన్ని హద్దు యొక్క ఆకర్షణలకు దూరంగా తీసుకువెళ్తుంది. దీనినే సంపూర్ణ సంపన్న బాబా సమాన స్థితి అని అంటారు. ఈ స్థితి యొక్క అభ్యాసిగా అయ్యారా? స్థూలకర్మేంద్రియాల విషయం అయితే స్థూలమైనది. ఈ కర్మేంద్రియజీత్‌గా అవ్వటం సహజమే కానీ మనస్సు,బుద్ధి, సంస్కారాలైన సూక్ష్మశక్తులపై విజయీ అవ్వాలి, ఇది సూక్ష్మ అభ్యాసం. ఏ సమయంలో ఏ సంకల్పం చేయాలో అదే సంకల్పం చేయాలి, ఏ సమయంలో ఏ సంస్కారం ప్రత్యక్షం చేయాలో అదే

Created by Universal Document Converter

సంస్కారం ప్రత్యక్షం చేయాలి దీనినే సూక్ష్మశక్తులపై విజయం పొందటం అంటే రాజఋషి స్థితి అని అంటారు. ఎలా అయితే స్థూల కర్మేంద్రియాలకు ఇది చేయి అని ఆజ్ఞ ఇస్తున్నారు కదా! చేయి క్రిందికి ఉండకూడదు, పైకి ఉండాలి అంటే పైకి వస్తుంది కదా! అదేవిధంగా సంకల్పం మరియు సంస్కారం మరియు నిర్ణయశక్తి అయిన బుద్ధి కూడా ఆజ్ఞపై నడవాలి. ఆత్మ అంటే రాజా. మనస్సుకి అంటే సంకల్పశక్తికి ఇప్పుడిప్పుడే ఏకాగ్రం అయిపోవాలి అని ఆజ్ఞాపించగానే ఒక సంకల్పంలోనే స్థితులైపోవాలి. రాజు యొక్క ఆజ్ఞను అదే ఘడియలో ఆ రకంగానే అంగీకరించాలి. ఇదే రాజ్యాధికారానికి గుర్తు. మూడు, నాలుగు నిమిషాల అభ్యాసం తర్వాత మనస్సుఅంగీకరించడం లేదా ఏకాగ్రంగా ఉండడానికి బదులు అలజడి అయిన తర్వాత ఏకాగ్రంగా అవ్వటం దీనిని ఏమంటారు? అధికారి అంటారా? ఇలా పరిశీలన చేసుకోండి. ఎందుకంటే అంతిమసమయం యొక్క అంతిమ ఫలితం యొక్క సమయం ఒక సెకనే ఉంటుంది మరియు ఒకే ప్రశ్న ఉంటుంది. ఇది మెదటే చెప్పాను. ఒకవేళ ఈ సూక్ష్మశక్తులపై అధికారి అయ్యే అభ్యాసం కనుక లేకపోతే అంటే మీ మనస్సు రాజు అయిన మీ యొక్క ఆజ్ఞను ఒక ఘడియలో అంగీకరించడానికి బదులు రెండు,మూడు ఘడియలకు కనుక అంగీకరిస్తే వారిని రాజ్యాదికారి అంటారా లేదా వారు ఒక సెకను యొక్క అంతిమ పరిక్షలో పాస్ అవుతారా? ఎన్ని మార్కులు లభిస్తాయి?

అదేవిధంగా బుద్ధి అంటే నిర్ణయశక్తిపై కూడా అధికారిగా ఉండాలి అంటే ఏ సమయంలో, ఏ పరిస్థితియో దాని ప్రమాణంగా, ఆ సెకనులో యదార్ధ నిర్ణయం తీసుకోవాలి, దీనినే బుద్ధిపై అధికారం అంటారు. పరిస్థితి లేదా సమయం గడిచిపోయిన తర్వాత ఇది జరుగకూడదు, ఒకవేళ ఈ నిర్ణయం తీసుకుంటే చాలా బావుండేది ఇలా అనుకోకూడదు. కనుక సమయానికి యదార్ధ నిర్ణయం తీసుకోవటమే రాజ్యాధికారి ఆత్మకి గుర్తు. కనుక పరిశీలించుకోండి. రోజంతటిలో రాజ్యాధికారి అంటే ఈ సూక్ష్మశక్తులను కూడా ఎంత వరకు ఆజ్ఞలో ఎంతవరకు నడిపించగలుగుతున్నాను? అని. రోజూ మీ కర్మచారుల యొక్క సభ పెట్టుకోండి. పరిశీలించుకోండి – స్థూల కర్మేంద్రియాలు లేదా సూక్ష్మశక్తులైన కర్మచారులు అదుపులో ఉంటున్నాయా లేదా ఉండటంలేదా? అని. ఇప్పటి నుండి రాజ్యాధికారిగా అయ్యే సంస్కారం అనేక జన్మలు రాజ్యాధికారిగా చేస్తుంది. అర్ధమైందా? అదేవిధంగా సంస్కారం ఎక్కడా మోసం చేయటం లేదు కదా? అని చూసుకోండి. ఆది, అనాది సంస్కారాలు. అనాది సంస్కారాలు శుద్ధ శ్రేష్ట పావన సంస్కారాలు. సర్వగుణస్వరూప సంస్కారాలు మరియు ఆదిదేవ్ ఆత్మ యొక్క రాజ్యాధికారి యొక్క సంస్కారాలు, సర్వప్రాప్తి స్వరూప సంస్కారాలు, సంపన్న, సంపూర్ణ సంస్కారాలు స్వతహా సంస్కారాలుగా ఉండాలి. సంస్కారంపై రాజ్యాధికారిగా అవ్వటం అంటే సదా అనాది, ఆది సంస్కారాలు ప్రత్యక్షంగా ఉండాలి. స్వతహా సంస్కారాలుగా ఉండాలి. మధ్య అంటే ద్వాపరయుగం నుండి ప్రవేశించిన సంస్కారాలు ఆకర్షితం చేయకూడదు. సంస్కారాలకు వశమై బలహీనంగా అవ్వకూడదు. నా పాత సంస్కారాలు అంటారు కదా! వాస్తవానికి అనాది, అది సంస్కారాలే పాత సంస్కారాలు. ఇవి మధ్యలో ద్వాపరయుగం నుంచి వచ్చిన సంస్కారాలు. అంటే పాత సంస్కారాలు అంటే ఆది సంస్కారాలు అవుతాయా లేదా మధ్య సంస్కారాలు అవుతాయా? ఏదైనా హద్దు ఆకర్షణ యొక్క సంస్కారం ఆకర్షిస్తే సంస్కారాల పై రాజ్యాధికారి అయ్యారు అని అంటారా? రాజ్యంలో ఒక శక్తి అయినా లేదా ఒక కర్మచారి కర్మేంద్రియం అయినా ఒకవేళ ఆజ్ఞలో లేకపోతే వారిని సంపూర్ణ

Created by Universal Document Converter

రాజ్యాధికారి అంటారా? మీరందరూ ప్రతిజ్ఞ చేస్తున్నారు - మేము ఒకే రాజ్యం, ఒకే ధర్మం, ఒకే మతాన్ని స్థాపన చేసేవారము అని. ఈ ప్రతిజ్ఞ బ్రహ్మాకుమారీ మరియు బ్రహ్మాకుమారులు అందరూ చేస్తున్నారు కదా! అది ఎప్పుడు స్థాపన అవుతుంది? భవిష్యత్తులో స్థాపన అవుతుందా? స్థాపనకి నిమిత్తులు ఎవరు? బ్రహ్మయా లేదా విష్ణువా? బ్రహ్మ ద్వారా స్థాపన అవుతుంది కదా! ఎక్కడ బ్రహ్మ ఉంటారో అక్కడ బ్రాహ్మణులు కూడా వెంటే ఉంటారు. బ్రహ్మ ద్వారా అంటే బ్రాహ్మణుల ద్వారా స్థాపన. అది ఎప్పుడు అవుతుంది? సంగమయుగంలోనా లేదా సత్యయుగంలోనా? సత్యయుగంలో అయితే పాలన ఉంటుంది కదా! బ్రహ్మ మరియు బ్రాహ్మణుల ద్వారా స్థాపన అనేది ఇప్పుడే జరుగుతుంది.కనుక మొదట స్వరాజ్యంలో చూసుకోండి - ఒకే రాజ్యం, ఒకే ధర్మం (ధారణ) ఒకే మతం ఉందా? అని. ఒకవేళ ఒక కర్మేంద్రియం అయినా మాయ యొక్క మతంపై నడిస్తే ఒకే రాజ్యం, ఒకే మతం అనరు. కనుక మొదట పరిశీలించుకోండి - ఒకే రాజ్యం, ఒకే ధర్మం అనేది స్వరాజ్యంలో స్థాపన చేసుకున్నామా లేదా అప్పుడప్పుడు సింహాసనంపై మాయ కూర్చోవటం, అప్పుడప్పుడు మీరు కూర్చోవటం ఇలా జరుగుతుందా? ప్రతిజ్ఞను ప్రత్యక్షంలోకి తీసుకు వచ్చానా లేక లేదా - అని పరిశీలించుకోండి. అనాది సంస్కారాలకు బదులు మధ్య సంస్కారాలు ప్రత్యక్షం అయితే ఇది అధికారం కాదు కదా!

రాజఋషి అంటే అన్నింటికీ రాజ్యాధికారి. రాజ్యాధికారిగా సదా మరియు సహజంగా ఎప్పుడు అవుతారంటే ఎప్పుడైతే ఋషి అంటే బేహద్ వైరాగ్యవృత్తి యొక్క అభ్యాసిగా ఉంటారో అప్పుడే అవుతారు. వైరాగ్యం అంటే తగుల్పాటు ఉండకూడదు. సదా బాబాకి ప్రియంగా ఉండాలి. ఈ ప్రియమైన స్థితియే అతీతంగా చేస్తుంది.బాబాకి ప్రియంగా అయ్యి, అతీతంగా అయ్యి కార్యంలోకి రావాలి వీరినే బేహద్ వైరాగి అంటారు. బాబాకి ప్రియంగా కాకపోతే అతీతంగా కూడా కాలేరు తగుల్పాటులోకి వచ్చేస్తారు. బాబాపై ప్రేమ ఉంటే ఇక ఏ వ్యక్తి, వైభవంపై ప్రేమ ఉండదు. వారు సదా ఆకర్షణలకి అతీతంగా ఉంటారు.దీనినే నిర్లిప్తస్థితి అంటారు. ఏ హద్దు యొక్క ఆకర్షణలోకి రారు. రచన లేదా సాధనాలతో నిర్లిప్తంగా అయ్యి కార్యంలోకి తీసుకువస్తారు. ఇలా బేహద్ బేహద్వైరాగి, సత్యమైన రాజఋషిగా అయ్యారా? ఒకటి లేదా రెండు బలహీనతలు ఉన్నాయి లేదా కేవలం ఒక సూక్ష్మశక్తి లేదా కర్మేంద్రియం తక్కువగా అదుపులో ఉంది, మిగిలినవన్నీ బావున్నాయి అనుకోకండి. కానీ ఒక బలహీనత ఉన్నా అది మాయకి ద్వారం. చిన్న ద్వారమైనా, పెద్ద ద్వారమైనా ద్వారం ద్వారమే కదా! ఒక వేళ ఆ ద్వారం తెరిచి ఉంటే మాయజీత్‌గా జగత్‌జీత్‌గా ఎలా అవుతారు?

ఒకవైపు ఒకే రాజ్యం, ఒకే ధర్మం యొక్క బంగారు ప్రపంచాన్ని ఆహ్వానిస్తున్నారు మరియు వెనువెంట మరలా బలహీనత అంటే మాయని కూడా ఆహ్వానిస్తున్నారు ఇలా మాయను కూడా ఆహ్వానిస్తే ఫలితం ఏమి ఉంటుంది? చింతలో ఉండిపోతారు. అందువలన ఇది చిన్న విషయంగా భావించకండి. ఇంకా సమయం ఉంది, చేస్తాము, ఇతరులలో కూడా చాలా లోపాలు ఉన్నాయి నాలో కేవలం ఒకటే ఉంది అని. ఇలా ఇతరులని చూస్తూ, స్వయం ఉండిపోకండి. బ్రహ్మాబాబాని చూడండి అని చెప్పారు. సర్వులకి సహయోగిగా మరియు స్నేహిగా తప్పకుండా అవ్వండి.గుణగ్రాహకులుగా అవ్వండి కానీ తండ్రిని అనుసరించండి. బ్రహ్మాబాబా యొక్క అంతిమస్థితి రాజఋషి స్థితి. పిల్లలపై ప్రేమ ఉన్నా, పిల్లలను ఎదురుగా చూస్తూ కూడా అతీతంగానే

Created by Universal Document Converter

ఉండేవారు కదా! బ్రహ్మాబాబాలో బేహద్ వైరాగ్యస్థితి అనేది ప్రత్యక్షంగా చూసారు. కర్మభోగం ఉన్నప్పటికీ కూడా కర్మేంద్రియాలపై అధికారి అయ్యి అంటే రాజఋషి అయ్యి సంపూర్ణస్థితి యొక్క అనుభవం చేయించారు. అందువలనే తండ్రిని అనుసరించండి అని చెప్తున్నారు. మీ రాజ్య అధికారులను, రాజ్య వ్యవహారకర్తలను సదా చూసుకుంటూ ఉండాలి. ఏ రాజ్య కార్యవ్యవహారి ఎక్కడా మోసం చేయకూడదు. మంచిది.

**నలువైపుల ఉన్న సదా రాజఋషి ఆత్మలకు, సదా స్వయం పై రాజ్యం చేసేవారికి, సదా విజయీ అయ్యి నిర్విఘ్న రాజ్యవ్యవహారాన్ని నడిపించే అధికారి ఆత్మలకు, సదా బేహద్ వైరాగ్య వృత్తిలో ఉండే ఋషి కుమారీ, కుమారీలకు, సదా బాబాకి ప్రియంగా అయ్యి అతీతంగా అయ్యి కర్మ చేసే పిల్లలకు సదా బ్రహ్మాబాబాని అనుసరించే నమ్మకదారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సిద్ధికి ఆధారం - శ్రేష్ఠవృత్తి...... 6-12-87

**స్వపరివర్తనలో " మొదటి నేను " మరియు సేవలో " మొదటి మీరు " అనే హోలీ హంసలైన బ్రాహ్మణాత్మలతో అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-**

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క హోలీహంసల (పవిత్ర హంసల) సభ చూస్తున్నారు. ప్రతి ఒక్క హోలిహంస తన శ్రేష్టస్థితి యొక్క ఆసనంపై విరాజమానమై ఉంది. ఆసనధారి హోలిహంసల సభ కల్పమంతటిలో అలౌకికమైనది మరియు అతీతమైనది. ప్రతి ఒక్క హోలీహంస విశేషతలతో అతి సుందరంగా అలంకరిచబడి ఉంది. విశేషతలే శ్రేష్టఅలంకరణ. .అలంకరించబడిన హోలీహంస ఎంత ప్రియంగా అనిపిస్తుంది? బాప్‌దాదా ప్రతి ఒక్కరి విశేషతల యొక్క అలంకరణ చూసి సంతోషిస్తున్నారు. అందరూ అలంకరించబడి ఉన్నారు. ఎందుకంటే బాప్‌దాదా బ్రాహ్మణ జన్మ ఇస్తూనే చిన్నతనం నుండే " విశేషాత్మ భవ " అనే వరదానాన్ని ఇచ్చారు. నెంబర్‌వారీగా ఉన్నప్పటికీ కూడా చివరి నెంబర్ కూడా విశేషాత్మ. బ్రాహ్మణ జీవితంలోకి రావటం అంటే విశేషాత్మలలోకి వచ్చేసారు. బ్రాహ్మణ పరివారంలో చివరి నెంబర్ అయినా కానీ విశ్వం యొక్క అనేక ఆత్మలలో విశేషమైనది. అందువలనే కొట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమంది అనే మహిమ ఉంది. కనుక బ్రాహ్మణుల సభ అంటే విశేషాత్మల యొక్క సభ.

ఈరోజు బాప్‌దాదా చూస్తున్నారు, విశేషతల అలంకరణ అయితే బాబా అందరికీ ఒకే విధంగా చేసారు కానీ కొందరు ఆ అలంకరణను ధారణ చేసి సమయప్రమాణంగా కార్యంలో ఉపయోగిస్తున్నారు. మరియు కొందరు ధారణ చేయటంలేదు. కొందరు సమయప్రమాణంగా కార్యంలో ఉపయోగించటం లేదు. ఏవిధంగా అయితే ఈ రోజుల్లో రాయల్ ఫ్యామిలీ వారు (ఉన్నతమైన కుటుంబం) సమయానుసారంగా అలంకరణ చేసుకుంటారు కదా ఎంత బావుంటారు! ఎటువంటి సమయమో ఆవిధమైన అలంకరణ చేసుకోవాలి వారినే జ్ఞానస్వరూపులు అని అంటారు. ఈ రోజుల్లో అలంకరణకు వేర్వేరు సెట్స్ పెట్టుకుంటున్నారు కదా! మరి బాప్‌దాదా

Created by Universal Document Converter